అల్లూరి సీతారామరాజుకి నివాళి



మైపగ్రామంలో క్షత్రీయ సంఘం ప్రతినిధులతో కలిసి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదర్‌నగర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): మకర సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం మైపగ్రామంలో స్థానిక క్షత్రీయ సంఘం ప్రతినిధులతో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్షత్రీయ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్



కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావును హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై తమ నిరసను విన్పించడం కూడా తప్పేనా అని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కౌసిక్ రెడ్డి అరెస్ట్ నేపథ్యంలో ఎలాంటి ఆందోళనలు జరుగకుండా ముందస్తుగా కేపీహెచ్‌బీ పోలీసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ధనలక్ష్మీ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరాను హౌస్ అరెస్ట్ చేశారు.



సతీష్ అరోరాను హౌస్ అరెస్ట్ చేసిన పోలీస్

హైదర్‌నగర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసినందుకు ఎక్కడ ధర్నాలు చేపడతారని భయంతోనే ప్రభుత్వం సంక్రాంతి పండుగ రోజు పోలీసులను ఇంటికి పంపించి తనను హౌస్ అరెస్టు చేయడం దారుణమని మాజీ కార్పొరేటర్ రంగారావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి సొంత ఆస్తులు కాపాడుకునేందుకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే సంజయ్‌ను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కాదని ముమ్మాటికి పోలీసుల రాజ్యాంగా ఉందన్నారు.



మాజీ కార్పొరేటర్ రంగారావును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

సుబ్రహ్మణ్య స్వామి సేవలో నేతలు



సుబ్రహ్మణ్యస్వామి సేవలో మాజీ కార్పొరేటర్ బాబురావు, నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 15(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఏపీలోని మోపిదేవి సుబ్రహ్మణ్య స్వామిని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు దర్శించుకున్నారు. బాలాజీనగర్, మూసాపేట్ డివిజన్లకు చెందిన నాయకులు, మిత్రులతో కలిసి ఆయన తీర్థయాత్రకు వెళ్లారు. కార్యక్రమంలో సప్పిడి శ్రీనివాసరావు, పరమేశ్వర్, రమేష్, జిల్లా జీత్‌రావు, అంజి గౌడ్, శ్రవణ్, సుశీల్ కుమార్, రాజ్‌కుమార్, రంగమోహన్, ఘంటా సుబ్బారావు, భరత్‌గౌడ్, నర్సింగరావు, శ్రీను పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 15(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేష్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్‌ను బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ఆవిష్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పి.నాగిరెడ్డి, టి.వేణు, రమాదేవి, సంధ్య, తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్‌పుత్, మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బాలానగర్ అధ్యక్షుడిగా కిరణ్



కిరణ్‌ను సత్కరించిన బీజేపీ నాయకులు

బాలానగర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): బీజేపీ బాలానగర్ డివిజన్ అధ్యక్షుడిగా డా. కిరణ్, మేడ్చల్ అర్బన్ జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా రాజేంద్రప్రసాద్ నియమితులయ్యారు. మేడ్చల్ జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు ఇప్పటి వరకు డివిజన్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన జీఆర్ రమేష్ నేతృత్వంలో జిల్లా అధ్యక్షుడి ఎన్నిక చేపట్టారు. ఈసందర్భంగా సభ్యులు డివిజన్ అధ్యక్షుడు డా. కిరణ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రాజేంద్ర ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సురేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్తూరు రమేష్, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు శివరంజని, వివిధ మోర్చాల అధ్యక్షులె, శక్తి కేంద్రాల నాయకులు పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లు

- పట్టించుకోని అధికారులు, పాలకులు
- ఇబ్బంది పడుతున్న భగత్‌సింగ్‌నగర్ వాసులు

కుత్బుల్లాపూర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న పాలకులు, అధికారుల పనితీరును వేలెత్తి చూపుతున్నాయి. ఇదంతా బడుగు, బలహీన వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలు కావడమేనని, తమ బస్తీలపై సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతల్ డివిజన్ పరిధి భగత్‌సింగ్‌నగర్‌లోని రోడ్ల సమస్య తీవ్రంగా ఉంది. దశాబ్దం క్రితం వేసిన రోడ్లు కావడంతో కంకర తేలి.. అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా రోడ్డు నెంబర్-33లో కంకర తేలి గుంతగా మారడంతో మురుగు నిలుస్తోంది.

రోడ్డు నంబర్లు 40, 43 వద్ద కంకర తేలి వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు పర్యాయాలు కార్పొరేటర్‌గా గెలిపిస్తే తమపై సవితి తల్లి ప్రేమను చూపిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల పనితీరైతే నల్లేరుపై నడకగా మారిందని, తమ బస్తీకి ఏ ఒక్క అధికారి కూడా వచ్చి సమస్యలు అడిగిన పాపాన పోలేదంటున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తామని చెబుతున్న అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లు వేయాలని, లేదంటే తాత్కాలిక మరమ్మతులు చేసి రోడ్లను బాగు చేయాలని బస్తీవాసులు కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం

ఈ విషయంపై గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డిని వివరణ కోరగా... భగత్‌సింగ్‌నగర్‌లో ఉన్న రోడ్లను ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలిసి పరిశీలిస్తామన్నారు. మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.



కంకరతేలిన 43వ నంబర్ రోడ్డు



40వ నంబర్ రోడ్డు..



శిథిలమైన 33వ నంబర్ రోడ్డులో నిలిచిన మురుగు

బురదమట్టితో పూడ్చారు..

జీడిమెట్ల, జనవరి 15(ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డు అధ్వానంగా మారింది. మారుమూల గ్రామాల్లో మాదిరిగా నడిరోడ్డుపై పడిన గుంతను బురదమట్టితో పూడ్చారు. వాహనాలు ప్రయాణిచడం, నీరు ప్రవహించడంతో గుంతలు మరింత పెద్దవిగా మారాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారింది. కనీసం కార్పొరేటర్ కూడా పట్టించుకోకవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండుగ రోజుల్లో కూడా ఈ పరిస్థితి దాపురించడంపై గాజులరామారం సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులపై స్థానికులు మండిపడుతున్నారు. తక్షణమే ఇందిరాగాంధీ బొమ్మవద్ద పడిన గుంతను సక్రమంగా పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.



జగద్గిరిగుట్ట ఇందిరమ్మ విగ్రహం వద్ద గుంత

రోడ్డుపైనే మురుగు

గాజులరామారం, జనవరి 15(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ మహదేవపురం ప్రధాన రోడ్డుపై నిత్యం మురుగు పారుతోంది. పదిహేను రోజుల నుంచి ఈ సమస్య తీవ్రంగా ఉన్నా అధికారులు స్పందించక పోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఈరోడ్డుపై వెళ్లాలంటేనే భయపడుతూ వెళ్లాల్సి వస్తోందని స్థానికులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



మహదేవపురం రోడ్డుపై పారుతున్న మురుగు

ముగిసిన ఎస్పీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు

- 16 ఓట్ల మెజారిటీలో గెలుపొందిన కార్తీక్

ఫతేనగర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ ఎస్పీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా ముగిసాయి. అధ్యక్ష పదవి కోసం జరిగిన ఈ ఎన్నికల్లో స్థానికులు గీడిగంటి కార్తీక్, హరినాథ్‌బాబ్జి అధ్యక్ష్య పదవికోసం పోటీ పడ్డారు. సీక్రెట్ బ్యాలెట్ ద్వార జరిగిన ఈ ఎన్నికలో 132(మొత్తం 215 ఓట్లు) మంది కాలనీ వాసులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలో గీడిగంటి కార్తీక్ 73, హరినాథ్‌బాబ్జి 59 ఓట్లు సాధించారు. 14 ఓట్ల మెజారిటీతో విజేతగా నిలిచిన కార్తీక్‌ను ఎన్నికల నిర్వహణాధికారి, అడ్వకేట్ పి. రఘుపతిరెడ్డి ఎస్పినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ప్రకటించారు. అధ్యక్షుడిగా నియమితులైన కార్తీక్ బుధవారం సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షురాలు జ్యోతిగౌడ్‌తో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌ను శోభనా కాలనీలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్తీక్‌ను కార్పొరేటర్ సతీష్‌గౌడ్ గౌడ్ శాలువాతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎస్పీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కార్తీక్‌ను అభినందిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

మహిళ ఆత్మహత్యాయత్నం.. కాపాడిన పోలీసులు



రైలుపట్టాలపై ఆత్మహత్యకు సిద్ధపడిన మంగమ్మకు సర్దిచెబుతున్న పోలీసులు

బాలానగర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది రైల్వేట్రాక్‌పై పడుకొని ఆత్మహత్యకు సిద్ధపడిన ఓ మహిళలను బాలానగర్ పోలీసులు రక్షించారు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి ఫిరోజ్‌గూడ రైల్వేస్టేషన్‌లో మంగళవారం చోటు చేసుకుం ది. వివరాల్లోకి వెళ్తే... బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి రాజూ కాలనీలో నివాసముండే మంగమ్మ(45) కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైంది. మంగళవారం ఇంట్లో చెప్పకుండా ఫిరోజ్‌గూడ రైల్వే స్టేషన్‌కు చేరుకొని పట్టాలపై పడుకొని రైలు కోసం వేచి చూడసాగింది. గమనించిన స్టేషన్ సిబ్బంది వెంటనే బాలానగర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పెట్రో మొబైల్-1 పోలీస్ కానిస్టేబుళ్లు రవీందర్, సుధాకర్‌రెడ్డి సమయ స్ఫూర్తితో వ్యవహరించి మహిళకు నర్ది చెప్పి ఆమె కుటుంబ సభ్యులను పిలిపించి అప్పగించారు. తగిన సమయంలో స్పందించి మహిళ ప్రాణాలు కాపాడిన కానిస్టేబుళ్లను బాలానగర్ సీఐ నర్సింహ్మరాజు అభినందించారు.

బాలిక అదృశ్యం

బాలానగర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో 15 ఏళ్ల బాలిక అదృశ్యమైంది. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి గౌతమీనగర్‌లో బుధవారం జరిగింది. 9వ తరగతి చదివిన ఈ బాలిక ప్రస్తుతం బ్యూటీషియన్ ట్రైనింగ్ చేస్తున్నట్టు తల్లి తండ్రులు పోలీసులకు తెలిపారు. బాలిక మంగళవారం బయటకు వెళ్లొస్తానని తల్లితండ్రులతో చెప్పి తిరిగి రాలేదు. ఆమె కోసం వెతికినా ఆచూకీ దొరకక పోవడంతో తల్లి తండ్రులు బుధవారం బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సతీష్ అనే వ్యక్తితపై తమకు అనుమానం ఉన్నట్టు తల్లి తండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిసింది.

2న ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు శతజయంతి



రేడియాలజీ జాతీయ సదస్సు బ్రోచర్‌ను విడుదల చేసిన డాక్టర్ బీరప్ప నగరి, వైద్యాధికారులు, వైద్యులు

హైదరాబాద్ సిటీ, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): నిజాం వైద్య విజ్ఞాన సంస్థ మాజీ వ్యవస్థాపక డైరెక్టర్ పద్మశ్రీ ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు శత జయంతి సందర్భంగా వచ్చే నెల 2వ తేదీన క్రెస్ట్ ఆడిటోరియంలో రేడియాలజీ జాతీయ సదస్సును సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్, తెలంగాణ శాఖ, నిజాం వైద్య విజ్ఞాన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను నిమ్స్‌లో బుధవారం సంచాలకులు డాక్టర్ బీరప్ప నగరి, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, నిమ్స్ రేడియో డయాగ్నోసిస్ విభాగపు అధిపతి డాక్టర్ అను కపూర్ ఆవిష్కరించారు. అలాగే, ఉత్తమ పరిశోధన పత్రానికి ప్రొఫెసర్ కాకర్ల ఉత్తమ శాస్త్రీయపత్రం పేరిట నగదు బహుమతి, మెమోంటోతో సత్కరిస్తారు. ఈ సందర్భంగా రేడియాలజీ విభాగంలో ఉత్తమ సేవలందించిన రేడియోగ్రాఫర్‌కి డాక్టర్ కాకర్ల జీవనసాఫల్య అవార్డు బహూకరించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది అవార్డును ముంబాయి లోని టాటా మెమోరియల్ ఆస్పత్రి టెక్నికల్ ఆఫీసర్ శంకర్ కె భగత్ కు ప్రదానం చేయనున్నారు. సదస్సులో వైద్యులు జె.జగన్‌మోహన్‌రెడ్డి, విజయానంద్ ఎచ్ కేల్కరి, రామకృష్ణ, రావూరి పవర్, పన్నీర్ సెల్వం, గడ్డం గంగాధర్, అర్జున్ మంజే గౌడ, సుజాత పట్నాయక్ వివిధ అంశాలపై అతిథి ఉపన్యాసాలు ఇవ్వనున్నారు. అలాగే పలు రాష్ట్రాల నుంచి రేడియాలజీ విద్యార్థులు వేర్వేరు అంశాలపై పరిశోధన పత్రాలు సమర్పించనున్నారు. కార్యక్రమంలో నిమ్స్ వైద్య అనుబంధ వృత్తి కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ అకాడమిక్ డైరెక్టర్, కార్యక్రమం చైర్‌పర్సన్ దామోదర నాయుడు పాల్గొన్నారు.

చిన్నారులకు పతంగుల పంపిణీ



చిన్నారులకు పతంగుల పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శ్రీరాందాసు రఘరామయ్య సహకారంతో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని చిన్నారులకు పతంగులను పంపిణీ చేశారు. రమ్యగ్రౌండ్‌లో 300 మంది చిన్నారులకు ఒక్కొక్కరికీ రెండు చొప్పున పతంగులను పంపిణీ చేసినట్లు అధ్యక్షులు కట్టా నరసింగరావు తెలిపారు. హిందూ సంస్కృతి, సాంప్రదయాలను పరిచయం చేయాలన్న ఉద్దేశ్యంతో సంక్రాంతి పర్వదినాన పతంగులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, జాలారి శివనారాయణరావు, యంపరాల సాంబశివరావు, అయినంపూడి శివసత్యనారాయణ, మొర్ల రామకృష్ణ, ముప్పాళ్ల సాంబశివరావు, యలమంచిలి వెంకటసుబ్రమణ్యేశ్వరరావు, చుంచు వెంకటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, వెంకటరామయ్య, చందు, వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



గాలిపటం ఎగురవేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ యువకులతో కలిసి సందడి చేశారు. తన నివాసంలోని డాబా పైకిన యువతను, బీఆర్ఎస్ నాయకులను ఉత్సాహపరుస్తూ పతంగులు ఎగురవేశారు.

- ఫతేనగర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి)

సంక్రాంతి.. తగ్గిన జన సంచారం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 15(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినం సందర్భంగా కేపీహెచ్‌బీ, భాగ్యనగర్, బాలాజీనగర్, కూకట్‌పల్లి, మూసాపేట్ ప్రాంత వాసులు సొంతూర్లకు వెళ్లడంతో ఆయా ప్రాంతాలు జన సంచార లేక నిర్మానుష్యంగా మారాయి. నిత్యం రద్దీగా ఉండే కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపు, మూసాపేట్ ఆంజనేయనగర్, కూకట్‌పల్లి బస్టాపు, మూసాపేట్ గూడ్‌షెడ్ రోడ్డు, తొమ్మిదోఫేజ్ ఆటో స్టాండ్, జేఎన్‌టీయూ సర్కిల్, భాగ్యనగర్ సాయిబాబు టెంపుల్, ఉషాముళ్లపూడి కమాన్, కేపీహెచ్‌బీ బస్టాపు ప్రాంతాల్లో నిత్యం జనంతో రద్దీగా కన్పించగా.. సంక్రాంతి సందర్భంగా ఏపీ వాసులు సొంతూర్లకు వెళ్లడంతో ఆయా ప్రాంతాలు అన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. ఛాయ్ తాగటానికి కూడా టీ స్టాల్స్ లేవంటే ఇక్కడ జనం ఏ మేరకు సొంతూర్లకు వెళ్లారో చెప్పవచ్చు. బడా వ్యాపారస్తులతో పాటు చిన్నపాటి ఉద్యోగులు, చిరు వ్యాపారులు సైతం ఐదు నుంచి ఏడు రోజుల పాటు గ్రామాల్లో జరిగే వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లడంతో టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్స్ కూడా మూత పడ్డాయి. అక్కడక్కడా ఉన్నా వారు రోజూ టీ తాగే స్టాల్స్ మూత పడటంతో కొత్త వాటి కోసం ఆరాతీశారు.



- బాలానగర్ పోలీస్‌స్టేషన్ ఎస్సై సరితారెడ్డి నేతృత్వంలో మహిళా కానిస్టేబుళ్లు శ్వేత, చంద్రకళ, మాధవి, స్వాతి, శ్రీదేవి పోలీస్ స్టేషన్ ఆవరణలో రంగు రంగుల ముగ్గులు వేసి సంక్రాంతి విశిష్టతను చాటి సిబ్బందికి పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

- బాలానగర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి)

66 గజాల్లోని అక్రమ నిర్మాణం సీజ్

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 15(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఓ భవనాన్ని బుధవారం మూసాపేట్ టౌన్‌ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ సులభ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఇడబ్ల్యూఎస్ ప్లాట్ నంబర్ 1076లో 66 గజాల్లో ఎనిమిది ఫ్లోర్స్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే పలు ఫిర్యాదులు అందడం, దానికి తోడు రెండు సార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో సదరు పేక మేడ భవనాన్ని సీజ్ చేసినట్లు టీపీఎస్ ప్రభావతి తెలిపింది. సెట్ బ్యాక్స్ లేకపోవడం, అనుమతులకు మించి నిర్మాణం చేస్తున్నారన్నారు. ఇడబ్ల్యుఎస్‌లో ఏడు, ఎనిమిది అంతస్తుల పేక మేడలు నిర్మిస్తుండాన్ని చూసి అధికారులు సైతం ఆశ్చర్యానికి గురయ్యారని చెప్పవచ్చు. ఏదేని ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏంటని గతంలోనే పలుమార్లు అధికారులకు స్థానిక నివాసితులు ఫిర్యాదులు చేశారు. తాజాగా నిర్మాణంలో ఉన్న పేక మేడను సీజ్ చేయడంతో కొత్తగా చేపట్టే నిర్మాణాలు అయినా ఆగుతాయని స్థానికులు విశ్వసిస్తున్నారు.



అధికారులు సీజ్ చేసిన ఈడబ్ల్యూఎస్ ప్లాట్ నంబర్ 1076 నిర్మాణం

బీఆర్ఎస్ నేతల అరెస్ట్



బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

దుండిగల్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయడంతో నిజాంపేట పరిధిలోని నాయకులు ఆందోళనలు చేస్తారనే ఉద్దేశంతో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని బీఆర్ఎస్ నాయకులను బాచుపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టు అయినవారిలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు, బాలాజీనాయక్, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతిసతీష్, నాయకులు సాంబశివారెడ్డి, జలగం చంద్రయ్య, రవిందర్‌రెడ్డి ఉన్నారు. అనంతరం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే శంభీపూర్ రాజు, కేపీ వివేకానందలు స్పందించి మాట్లాడడంతో విడుదల చేశారు.

చిత్తారమ్మదేవి జాతరకు సర్వం సిద్ధం

షాపూర్‌నగర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): గాజులరామారం చిత్తారమ్మదేవి జాతరకు సర్వం సిద్ధం చేసినట్టు ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్ తెలిపారు. ఈ ఏడాది జరుగనున్న జాతరకు ప్రత్యేకత ఉందని జాతర ప్రారంభమై 50 సంవత్సరాలు కావడంతో జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఈనెల 17 నుంచి 25వ తేదీ వరకు ఎనిమిది రోజుల పాటు జాతర వైభవంగా కొనసాగుతుందన్నారు. ఆదివారం అమ్మవారి ప్రధాన జాతర నిర్వహించనున్నట్టు తెలియజేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది అధిక సంఖ్యలో భక్తులు జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కావాలని కోరారు.



భక్తులకు దర్శనమిచ్చిన చిత్తారమ్మదేవి

అయ్యప్ప మహా పడిపూజ



పడిపూజలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్

నిజాంపేట్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీనివాసనగర్ అయ్యప్పస్వామి ఆలయంలో నాగార్జునస్వామి ఆధ్వర్యంలో మహ పడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ కొలన్ చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్ తనయ ధన్‌రాజ్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుమార్ రెడ్డి, గురుస్వామి వెంకట్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ జీడిమెట్ల అధ్యక్షుడిగా రాజు యాదవ్



రాజు యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పేట్ బషీరాబాద్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): బీజేపీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడిగా జోగిని రాజు యాదవ్‌ను నియమించారు. ఈసందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డిని కలిశారు. డివిజన్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, సీనియర్ నాయకులతో కలిసి పార్టీ కార్యక్రమాల్లో ముందుంటానని రాజు యాదవ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. బీజేపీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడిగా ఉన్న పులి బలరాంను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా నియమించారు.

బీజేపీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సతీష్‌సాగర్



పేట్‌బషీరాబాద్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): బీజేపీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడిగా పి.సతీష్ సాగర్ ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఈయనను బూత్ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యుల ఏకాభిప్రాయంతో కొంపల్లి మున్సిపల్ అధ్యక్షుడిగా నియమించుకున్నారు. ఈ పదవి ఇచ్చినందుకు మరింత బాధ్యత పెరిగిందని, స్థానిక సమస్యలపై సీనియర్ నాయకులను కలుపుకొని పోరాటం చేస్తానని తెలియజేశారు. బాధ్యతలు కట్టబెట్టిన పెద్దలు, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అమ్మో.. కాన్ కార్పోస్ చెట్లు



రోడ్డులో ఉన్న కాన్ కార్పోస్ చెట్లు

పేట్ బషీరాబాద్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనేది నానుడి అయితే... ఇది అన్ని రకాల చెట్లకు వర్తించదని కాన్ కార్పోస్ చెట్లు రుజువు చేస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో రంగారెడ్డినగర్ డివిజన్ ఐడీపీఎల్ చౌరస్తా నుంచి ఆస్బెస్టాస్ కమాన్ వరకు ప్రధాన రహదారిలోని డివైడర్‌లో కాన్ కార్పోస్ చెట్లను విపరీతంగా నాటడంతో పెరిగి ఇప్పుడు ప్రజలకు సమస్యలను తెచ్చి పెడుతున్నాయి. ఈ చెట్ల కారణంగా శ్వాశ కోశ వ్యాధులు వస్తున్నట్టు ఆయా ప్రాంతాల కాలనీలు, బస్తీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెట్లను తొలగించాలని పలుమార్లు ఏపీహెచ్‌బీ కాలనీకి చెందిన నాయకులు జోనల్ కమిషనర్, సర్కిల్ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోవడంలేదని వారు పేర్కొన్నారు. వీటివల్ల ఇబ్బందులున్నాయని, ఈ చెట్లను తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అధ్వాన రోడ్లు

- పట్టించుకోని అధికారులు, పాలకులు
- ఇబ్బంది పడుతున్న భగత్‌సింగ్‌నగర్ వాసులు

కుత్బుల్లాపూర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న పాలకులు, అధికారుల పనితీరును వేలెత్తి చూపుతున్నాయి. ఇదంతా బడుగు, బలహీన వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలు కావడమేనని, తమ బస్తీలపై సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతల్ డివిజన్ పరిధి భగత్‌సింగ్‌నగర్‌లోని రోడ్ల సమస్య తీవ్రంగా ఉంది. దశాబ్దం క్రితం వేసిన రోడ్లు కావడంతో కంకర తేలి.. అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా రోడ్డు నెంబర్-33లో కంకర తేలి గుంతగా మారడంతో మురుగు నిలుస్తోంది.

రోడ్డు నంబర్లు 40, 43 వద్ద కంకర తేలి వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు పర్యాయాలు కార్పొరేటర్‌గా గెలిపిస్తే తమపై సవితి తల్లి ప్రేమను చూపిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల పనితీరైతే నల్లేరుపై నడకగా మారిందని, తమ బస్తీకి ఏ ఒక్క అధికారి కూడా వచ్చి సమస్యలు అడిగిన పాపాన పోలేదంటున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తామని చెబుతున్న అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లు వేయాలని, లేదంటే తాత్కాలిక మరమ్మతులు చేసి రోడ్లను బాగు చేయాలని బస్తీవాసులు కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం

ఈ విషయంపై గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డిని వివరణ కోరగా... భగత్‌సింగ్‌నగర్‌లో ఉన్న రోడ్లను ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలిసి పరిశీలిస్తామన్నారు. మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.



కంకరతేలిన 43వ నంబర్ రోడ్డు



40వ నంబర్ రోడ్డు..



శిథిలమైన 33వ నంబర్ రోడ్డులో నిలిచిన మురుగు

బురదమట్టితో పూడ్చారు..

జీడిమెట్ల, జనవరి 15(ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డు అధ్వానంగా మారింది. మారుమూల గ్రామాల్లో మాదిరిగా నడిరోడ్డుపై పడిన గుంతను బురదమట్టితో పూడ్చారు. వాహనాలు ప్రయాణించడం, నీరు ప్రవహించడంతో గుంతలు మరింత పెద్దవిగా మారాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారింది. కనీసం కార్పొరేటర్ కూడా పట్టించుకోకవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండుగ రోజుల్లో కూడా ఈ పరిస్థితి దాపురించడంపై గాజులరామారం సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులపై స్థానికులు మండిపడుతున్నారు. తక్షణమే ఇందిరాగాంధీ బొమ్మవద్ద పడిన గుంతను సక్రమంగా పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.



జగద్గిరిగుట్ట ఇందిరమ్మ విగ్రహం వద్ద గుంత

రోడ్డుపైనే మురుగు

గాజులరామారం, జనవరి 15(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ మహదేవపురం ప్రధాన రోడ్డుపై నిత్యం మురుగు పారుతోంది. పదిహేను రోజుల నుంచి ఈ సమస్య తీవ్రంగా ఉన్నా అధికారులు స్పందించక పోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఈరోడ్డుపై వెళ్లాలంటేనే భయపడుతూ వెళ్లాల్సి వస్తోందని స్థానికులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



మహదేవపురం రోడ్డుపై పారుతున్న మురుగు

సంక్రాంతి సంబరం



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని దేవరయంజాల్‌లో కాంగ్రెస్ నాయకుడు పైసరి మహిపాల్‌రెడ్డి నిర్వహించిన సంబురాల్లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, నాయకులు రవిముదిరాజ్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.
- నిజాంపేట్, జనవరి 15(ఆంధ్రజ్యోతి)



కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు మల్లేశ్వరరావు, ప్రేమ్‌కుమార్, ఇస్మాయిల్, శ్రీనివాస్, నర్సింహయాదవ్, ఎం.శ్రీనివాస్
- నిజాంపేట్, జనవరి 15(ఆంధ్రజ్యోతి)



- కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలన్ హన్మంతరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్న సుభాశ్‌నగర్ మాజీ కౌన్సిలర్ రంగారావు సీనియర్ నాయకులు మహేందర్‌రెడ్డి, రాజారెడ్డి
- దుండిగల్, జనవరి 15(ఆంధ్రజ్యోతి)

66 గజాల్లోని అక్రమ నిర్మాణం సీజ్

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఓ భవనాన్ని బుధవారం మూసాపేట్ టౌన్‌ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ సులభ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఈడబ్ల్యూఎస్ ప్లాట్ నంబర్ 1076లో 66 గజాల్లో ఎనిమిది ఫ్లోర్స్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే పలు ఫిర్యాదులు అందడం, దానికి తోడు రెండు సార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో సదరు పేక మేడ భవనాన్ని సీజ్ చేసినట్టు టీపీఎస్ ప్రభావతి తెలిపింది. సెట్ బ్యాక్స్ లేకపోవడం, అనుమతులకు మించి నిర్మాణం చేస్తున్నారన్నారు. ఈడబ్ల్యూఎస్‌లో ఏడు, ఎనిమిది అంతస్తుల పేక మేడలు నిర్మిస్తుండాన్ని చూసి అధికారులు సైతం ఆశ్చర్యానికి గురయ్యారని చెప్పొచ్చు. ఏదేని ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏంటని గతంలోనే పలుమార్లు అధికారులకు నివాసితులు ఫిర్యాదులు చేశారు. తాజాగా నిర్మాణంలో ఉన్న పేక మేడను సీజ్ చేయడంతో కొత్తగా చేపట్టే నిర్మాణాలు అయినా ఆగుతాయని స్థానికులు విశ్వవిస్తున్నారు.



అధికారులు సీజ్ చేసిన ఈడబ్ల్యూఎస్ ప్లాట్ నంబర్ 1076 నిర్మాణం

ముగిసిన సంక్షేమ సంఘం ఎన్నికలు

- 16 ఓట్ల మెజారిటీలో గెలుపొందిన కార్తీక్

ఫతేనగర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ ఎస్పీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా ముగిసాయి. అధ్యక్ష పదవి కోసం జరిగిన ఈ ఎన్నికల్లో స్థానికులు గీడిగంటి కార్తీక్, హరినాథ్‌బాబ్జి అధ్యక్ష పదవికోసం పోటీ పడ్డారు. సీక్రెట్ బ్యాలెట్ ద్వార జరిగిన ఈ ఎన్నికలో 132(మొత్తం 215 ఓట్లు) మంది కాలనీ వాసులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలో గీడిగంటి కార్తీక్ 73, హరినాథ్‌బాబ్జి 59 ఓట్లు సాధించారు. 14 ఓట్ల మెజారిటీతో విజేతగా నిలిచిన కార్తీక్‌ను ఎన్నికల నిర్వహణాధికారి, అడ్వకేట్ పి. రఘుపతి రెడ్డి ఎస్పీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ప్రకటించారు. అధ్యక్షుడిగా నియమితులైన కార్తీక్ బుధవారం సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షురాలు జ్యోతిగౌడ్‌తో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌ను శోభనా కాలనీలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్తీక్‌ను కార్పొరేటర్ సతీష్‌గౌడ్ గౌడ్ శాలువాతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కార్తీక్‌ను అభినందిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

బాలయ్యబస్తీలో వీధికుక్కల బెడద

- ఆందోళనలో స్థానికులు

గాజులరామారం, జనవరి 15(ఆంధ్రజ్యోతి): బస్తీల్లో వీధి కుక్కలు విజృంభిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గాజులరామారం డివిజన్‌లోని బాలయ్య బస్తీలో వీధికుక్కలు తిరుగుతూ రాకపోకలు సాగించేవారి పైకి వస్తున్నాయి. దాదాపు పది మంది కుక్కల కాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఫిర్యాదు చేసినప్పుడే సిబ్బంది వచ్చి, వీధుల్లో తిరుగుతూ కుక్కలను పట్టుకొని వెళ్లి, పదిరోజులైన తర్వాత తిరిగి ఇక్కడే వదిలేసి వెళ్తున్నారు. దీంతో కుక్కలన్నీ ఒకచోట చేరి రాకపోకలు సాగించే వాహనదారులను వెంబడిస్తూ, గాయాపరుస్తున్నాయి. ఈబస్తీలో సుమారు వెయ్యికి పైగా ఉన్న జనాభా ఉంది. ముఖ్యంగా బాలయ్య విగ్రహం గల్లీలో ఈసమస్య తీవ్రంగా ఉందని, రాత్రి అయితే బస్తీలోకి రావాలంటే భయమేస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. చిన్న పిల్లలు బయట ఆడుకోవడానికి పంపించాలంటేనే భయమేస్తోందని వారి తల్లి దండ్రులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గల్లీల్లో తిరుగుతున్న కుక్కలను తీసుకెళ్లాలని బాలయ్యబస్తీ వాసులు కోరుతున్నారు.



గుంపులుగా చేరిన కుక్కలు

కుక్కలను పట్టుకెళ్లండి



బస్తీలో ఎక్కడ చూసినా వీధికుక్కలు సంచరిస్తున్నాయి. బస్తీలోకి ఎవరైనా కొత్తవారు రావాలంటేనే భయపడుతున్నారు. గతంలో చాలామంది వీధి కుక్కల కాటుకు బలై ఆస్పత్రి పాలయ్యారు. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలి.
- సునీల్‌కుమార్ వర్మ, స్థానికుడు

తల్లి మృతిని తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో పాటు తల్లి మృతి చెందిందని మనోవేదనతో ఓ వ్యక్తి విషం తాగి ఆత్మహత్య చేసకున్నాడు. పేట్ బషీరాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. వికారాబాద్ జిల్లాకు చెందిన ఆర్.రాజేందర్‌రెడ్డి(37) భార్య భవితతో కలిసి బతుకుదెరువు కోసం కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్‌కు వలస వచ్చాడు. ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఈనెల 14న భార్యను పండుగకు పుట్టింటికి పంపించాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దత్తాత్రేయనగర్‌లో వ్యక్తి...

పేట్ బషీరాబాద్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరేసుకొని మృతి చెందాడు. పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కుత్బుల్లాపూర్ సర్కిల్ దత్తాత్రేయనగర్‌లో నివాసముంటున్న బండ నవీన్(35) ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంటాడు. కొన్ని రోజులుగా కుటుంబ కలహాలతో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చాయి. ఈనెల 14న ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు పేట్ బషీరాబా ద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నవీన్ (ఫైల్)

గుర్తు తెలియని వ్యక్తి మృతి



జీడిమెట్ల, జనవరి 15(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ జలకన్య హోటల్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. గుర్తు తెలియని వ్యక్తి(35) చుట్టుపక్కల అడుకుంటూ ఉంటాడని పేర్కొన్నారు. అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. జగద్గిరిగుట్ట పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక అదృశ్యం

బాలానగర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో 15 ఏళ్ల బాలిక అదృశ్యమైంది. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి గౌతమీనగర్‌లో బుధవారం జరిగింది. 9వ తరగతి చదివిన ఈ బాలిక ప్రస్తుతం బ్యూటీషియన్ ట్రైనింగ్ చేస్తున్నట్టు తల్లి తండ్రులు పోలీసులకు తెలిపారు. బాలిక మంగళవారం బయటకు వెళ్లొస్తానని తల్లితండ్రులతో చెప్పి తిరిగి రాలేదు. ఆమె కోసం వెతికినా ఆచూకీ దొరకక పోవడంతో తల్లి తండ్రులు బుధవారం బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సతీష్ అనే వ్యక్తితపై తమకు అనుమానం ఉన్నట్టు తల్లి తండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిసింది.

2న ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు శతజయంతి



రేడియాలజీ జాతీయ సదస్సు బ్రోచర్‌ను విడుదల చేసిన డాక్టర్ బీరప్ప నగరి, వైద్యాధికారులు, వైద్యులు

హైదరాబాద్ సిటీ, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): నిజాం వైద్య విజ్ఞాన సంస్థ మాజీ వ్యవస్థాపక డైరెక్టర్ పద్మశ్రీ ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు శత జయంతి సందర్భంగా వచ్చే నెల 2వ తేదీన క్రెస్ట్ ఆడిటోరియంలో రేడియాలజీ జాతీయ సదస్సును సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్, తెలంగాణ శాఖ, నిజాం వైద్య విజ్ఞాన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను నిమ్స్‌లో బుధవారం సంచాలకులు డాక్టర్ బీరప్ప నగరి, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, నిమ్స్ రేడియో డయాగ్నోసిస్ విభాగపు అధిపతి డాక్టర్ అను కపూర్ ఆవిష్కరించారు. అలాగే, ఉత్తమ పరిశోధన పత్రానికి ప్రొఫెసర్ కాకర్ల ఉత్తమ శాస్త్రీయపత్రం పేరిట నగదు బహుమతి, మెమోంటోతో సత్కరిస్తారు. ఈ సందర్భంగా రేడియాలజీ విభాగంలో ఉత్తమ సేవలందించిన రేడియోగ్రాఫర్‌కి డాక్టర్ కాకర్ల జీవనసాఫల్య అవార్డు బహూకరించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది అవార్డును ముంబాయి లోని టాటా మెమోరియల్ ఆస్పత్రి టెక్నికల్ ఆఫీసర్ శంకర్ కె భగత్ కు ప్రదానం చేయనున్నారు. సదస్సులో వైద్యులు జె.జగన్‌మోహన్‌రెడ్డి, విజయానంద్ ఎచ్ కేల్కరి, రామకృష్ణ, రాఘూరి పవర్, పన్నీర్ సెల్వం, గడ్డం గంగాధర్, అర్జున్ మంజే గౌడ, సుజాత పట్నాయక్ వివిధ అంశాలపై అతిథి ఉపన్యాసాలు ఇవ్వనున్నారు. అలాగే పలు రాష్ట్రాల నుంచి రేడియాలజీ విద్యార్థులు వేర్వేరు అంశాలపై పరిశోధన పత్రాలు సమర్పించనున్నారు. కార్యక్రమంలో నిమ్స్ వైద్య అనుబంధ వృత్తి కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ అకాడమిక్ డైరెక్టర్, కార్యక్రమం చైర్‌పర్సన్ దామోదర నాయుడు పాల్గొన్నారు.



గుల్‌మొహర్ కాలనీ పార్కులో కుటుంబసభ్యులతో ఎమ్మెల్యే గాంధీ

గుల్‌మొహర్ కాలనీ పార్కును సందర్శించిన ఎమ్మెల్యే

గచ్చిబౌలి,జనవరి15(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ గుల్‌మొహర్ పార్కు కాలనీలోని పార్కును ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కుటుంబ సమేతంగా సందర్శించారు. మనవడు, మనవరాలితో పాటు ఎమ్మెల్యే పార్కులోని పక్షులు, కుందేలుతో సందడిగా గడిపారు. గాంధీ మాట్లాడుతూ, పార్కును కాలనీ సంక్షేమ సంఘం సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు కృషి చేస్తున్నదని, పార్కును జాతీయ స్థాయిలో అధికారులు గుర్తించి అవార్డు ఇవ్వడం సంతోషకరమన్నారు. కాలనీ అధ్యక్షుడు షేక్ ఖాసీం, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు : రంగారావు

హైదర్‌నగర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి) : హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసినందుకు ఎక్కడ ధర్నాలు చేస్తామోననే భయంతో ప్రభుత్వం సంక్రాంతి పండుగ రోజున పోలీసులను పంపించి తనను హౌస్ అరెస్టు చేయించడం దారుణమని మాజీ కార్పొరేటర్ రంగారావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి సొంత ఆస్తులు కాపాడుకునేందుకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే సంజయ్‌ను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాని ప్రజాపాలన కాదని ముమ్మాటికీ పోలీసుల రాజ్యంగా ఉందన్నారు.



మాజీ కార్పొరేటర్ రంగారావును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



భోజనం ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

పేదలకు భోజనం ప్యాకెట్ల అందజేత

గచ్చిబౌలి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి గోపీనగర్‌కు చెందిన రాజా అనే యువకుడు ఆరు నెలల క్రితం ప్రమాదవశాత్తూ మృతిచెందాడు. రాజా మిత్రులు అతడి జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్ల వద్ద పేదలకు భోజనం ప్యాకెట్లు అందజేశారు.

అయప్పస్వామి ఆలయంలో ఘనంగా పూజలు

భెల్‌కాలనీ, జనవరి 15(ఆంధ్రజ్యోతి) : బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల అయప్పస్వామి ఆలయంలో మకర సంక్రాంతి సందర్భంగా మంగళవారం విశేష హోమాలు పూజలు జరిగాయి. దేవాలయంలో రెండు నెలలుగా జరుగుతున్న మండల పూజలు బుధవారం ముగియగా, మకర సంక్రాంతి, మకరజ్యోతి దర్శనం సందర్భంగా అయ్యప్పకు నెయ్యాభిషేకం, గణపతిహోమం, విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. శబరిమళ మకరజ్యోతి దర్శనాన్ని భారీ స్క్రీన్‌పై ప్రదర్శిన ఏర్పాటు చేసి, భజనలు నిర్వహించగా వందలాది మంది అయ్యప్పస్వామి భక్తులు, మాలధారణ చేసిన స్వాములు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

23న మనూలో ఐఎంసీ వర్క్‌షాప్

హైదరాబాద్ సిటీ, జనవరి 15(ఆంధ్రజ్యోతి): మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలోని ఇన్‌స్ట్రుమెంటల్ మీడియా సెంటర్ ఆధ్వర్యంలో 'కమ్యూనిటీ రేడియో మేనేజ్‌మెంట్, కంటెంట్ క్రియేషన్' పేరుతో ఈనెల 23న వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని ఐఎంసీ డైరెక్టర్ రిజ్వాన్ అహ్మద్ తెలిపారు. కమ్యూనిటీ రేడియో ఎక్స్‌పర్ట్ ప్రొఫెసర్ వినోద్ పవరాల, డాక్టర్ ఆర్ శ్రీధర్, మన టీవీ మాజీ సీఈఓ డాక్టర్ వి రామారావుతో పాటు పలువురు నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

సైదాబాద్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ పూట సైదాబాద్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా ఓ మహిళ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కూకట్‌పల్లి కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేసే సి.బాలకృష్ణ పెద్దకుమార్తె పసుపులేటి సింధు భార్గవి (34)కి సైదాబాద్ పూసలబస్తీలో నివాసముండే సంతోష్‌కుమార్‌తో 12ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు, భార్గవి ప్రైవేటు సంస్థలో, సంతోష్‌కుమార్ ఫైనాన్స్ ఆఫీస్‌లో ఉద్యోగం చేసేవారు. కొంతకాలంగా సంతోష్ తాగుడుకు బానిసై ఉద్యోగాన్ని వదలివేసి ఇంట్లోనే ఉంటున్నాడు. నిత్యం మద్యం మత్తులో భార్యతో గొడవపడుతూ వేధించసాగాడు. సంక్రాంతి రోజు సాయంత్రం 4.30గంటలకు సైదాబాద్ కాలనీలోని తల్లిదండ్రుల వద్ద మాట్లాడి వెళ్లింది. అనంతరం పూసలబస్తీలోని వారి ఇంటికి వెళ్లి రాత్రి 6.15గంటల సమయంలో బెడ్రూంలోకి వెళ్లి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తన కూతురు మృతికి ప్రధాన కారకుడు అల్లుడు సంతోష్‌కుమార్‌తో పాటు, శ్రీనివాస్, సరితలు ఉన్నారని, వారిపై చర్య తీసుకోవాలని మృతురాలి తండ్రి బాలకృష్ణ సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిరుద్యోగం, ఆర్థిక సమస్యలతో వ్యక్తి..

చాదర్‌ఘాట్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాన్ని పోషించలేని వ్యక్తి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేట ఆనంద్‌నగర్‌నివాసి సంజయ్(40)కి 15ఏళ్ల క్రితం వివాహమైంది. ఇతనికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. రోజువారి కూలీగా పనిచేసి జీవనం సాగిస్తున్న సంజయ్‌కి కుటుంబ భారం మోయలేక, నిరుద్యోగంతో బాధపడుతున్నాడు. మకర సంక్రాంతి రోజైన మంగళవారం రాత్రి భోజనం చేసిన తర్వాత నిద్రించాడు. బుధవారం తెల్లవారు జామున 4.30గంటల ప్రాంతంలో లేచి చూడగా ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. పిల్లలతో కలిసి తన భర్త సంజయ్‌ను కిందకు తీసిన భార్య నాగమ్మ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. క్లూస్ టీమ్ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. తన భర్త సంజయ్ ఆత్మహత్యపై తమకు ఎవరిపై ఎలాంటి అనుమానాలు లేవని నాగమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. నిరుద్యోగంతో పాటు ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఆయన ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి అదృశ్యం

కొత్తపేట : ఎల్బీనగర్ పీఎస్ పరిధి మన్సూరాబాద్ సాయిసప్తగిరి కాలనీలో బయటకు వెళ్లిన వృద్ధుడు అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం, కునుముల గ్రామానికి చెందిన చుక్క ఎల్లయ్య కుటుంబ సభ్యులతో కలి సి మన్సూరాబాద్ సాయిసప్తగిరి కాలనీలో ఉంటున్నా డు. ఈనెల 12న అతడు బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి, తిరిగి ఇంటికి రాలేదు. అతడి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు బంధువులను, తెలిసిన వారిని సంప్రదించారు. ఫలితం దక్కకపోవడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎల్లయ్య గులాబీ రంగు చొక్కా, నీలం రంగు నిక్కరు ధరించాడని, అతడి ఆచూకీ తెలిసిన వారు 9948344666, 8688338687 ఫోన్‌నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

- ఇంటి వాకిళ్లలో రంగురంగుల ముత్యాల ముగ్గులు
- గాలిపటాలు ఎగురవేసిన యువత, చిన్నారులు

శేరిలింగంపల్లి జోన్‌బృందం, జనవరి 15(ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి వేడుకలను శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మూడు రోజుల పాటు జరుపుకున్న ఈ వేడుకల్లో మొదటి రోజు భోగిమంటలతో ప్రారంభమైంది. వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా చలి అధికంగా ఉండడంతో ఉదయం భోగిమంటలు వెలిగించారు. పల్లెసీమల్లో నువ్వుల కట్టెలను కాల్చి భోగి మంటలు వేశారు. మరుసటి రోజు ఉదయం ఇంటి వాకిళ్లను పేడ, పసుపు నీళ్లతో అలికి మహిళలు రంగవళ్లులు వేశారు. రకరకాల రంగులతో, రకరకాల ముగ్గులను పలు కాలనీల్లో తీర్చిదిద్దారు. గ్రేటెడ్ కమ్యూనిటీ, కాలనీలు, అపార్ట్‌మెంట్‌లల్లో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉల్లాసంగా పాల్గొన్నారు. కనుమ రోజు నాన్‌వేజ్‌తో పాటు రకరకాల పిండి వంటలు నోరు ఊరించేలా తయారు చేశారు. సంక్రాంతి రోజు సూర్యుడు కర్కటరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశించడంతో కుటుంబ సమేతంగా పలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మాదాపూర్, కొండాపూర్, హఫీజ్‌పేట, ఆల్విన్‌కాలనీ, మియాపూర్, మదీనగూడ, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వృద్ధులు, యువకులు, చిన్నారులు గాలి పటాలను ఉత్సాహంగా ఎగురవేశారు. పలుచోట్ల నిర్వహించిన పతంగుల పోటీల్లో యువకులు ఉల్లాసంగా పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పలు హోటళ్లలో గిరాకీ పెరిగింది. మందు కొనుగోలు చేసేందుకు వైన్‌షాపుల ముందు బారులు తీరారు.



ఇళ్లముందు వేసిన ముగ్గులు



ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులు



ఇంటిముందు పాలు పొంగించి వేడుకలు జరుపుకుంటున్న వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి - (హైదర్‌నగర్, ఆంధ్రజ్యోతి)

భెల్‌కాలనీ, జనవరి 15(ఆంధ్రజ్యోతి): రంగురంగుల ముత్యాల ముగ్గులు, ముంగిట్లో గొబ్బెమ్మలు, చిన్నారుల సంప్రదాయ వస్త్రధారణలు, యువకుల పతంగుల పోటీల నడుమ సంక్రాంతి పండుగ వేడుకలు కను మ వేడుకలతో ఘనంగా ముగిసాయి. మూడు రోజుల పాటు పిల్లాపాపలతో అట్టహాసంగా జరుపుకున్న సంక్రాంతి పండుగ సందర్భంగా భెల్ టౌన్‌షిప్, ఎంఐజీ, ఎల్ఐజీ కాలనీలు కళకళలాడాయి. పారిశ్రామిక వాడ కావడంతో భెల్ టౌన్‌షిప్‌లో దేశ నలుమూలల నుంచి వచ్చి స్థిరపడ్డ వారందరూ తెలు గు పండుగలను ఘనంగా జరుపుకున్నారు. కాలనీలో గల అన్ని దేవాలయా లు భక్తులతో కిటకిటలాడాయి. లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో స్వామి వారికి సుగంధద్రవ్యాలు, జలాల్లో అభిషేకాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు వేదాల భార్గవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మురళీకృష్ణస్వామి ఆలయంలో గోదాకల్యాణం అంగరంగవైభవంగా జరిగింది. వేంకటేశ్వరస్వామి ఆలయం లో నెలరోజులుగా వైభవంగా నిర్వహించిన ధనుర్మాస తిరుప్పావై మహోత్సవాలు సంక్రాంతితో ముగియగా, మకర సంక్రాంతి సందర్భంగా అన్ని దేవాలయాల్లో విశేషపూజలు నిర్వహించారు. శ్రీనివాసుని ఆలయంలో గోదాదేవి అమ్మవారికి పంచామృతాభిషేకం, మహాశాత్ మొర్రై నిర్వహించి గోదా వేంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించా రు. కాలనీలో గల యోగేశ్వర ఆలయం, కనకదుర్గాదేవి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. కాలనీలో గల అయప్పస్వామి ఆలయంలో అయప్పస్వామికి ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించి మహాపడిపూజలు చేశారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో జూదాలు, కోడిపందేలు జరుగకుండా టౌన్‌షిప్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు చేట్టారు. ఎంఐజీ కాలనీలో గల రామాలయం, విద్యుత్‌నగర్‌లో గల గాయిత్రీదేవి ఆలయం, హనుమాన్ ఆలయాల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు.

కాలనీల్లో సంక్రాంతి శోభ..

సంక్రాంతి పండుగ శోభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే పతుంగుల వేడుకలు కాలనీలల్లో ఉత్సాహంగా జరిగాయి. భెల్ ఎంఐజీకాలనీ, విద్యుత్‌నగర్, ఎల్ఐజీకాలనీ, శివారు ప్రాంతాల్లో యువకులు పెద్దఎత్తున పతంగులను ఎగురవేసి వేడుకను ఉత్సాహంగా జరుపుకున్నారు. డీజే సౌండ్స్‌తో, డప్పుల సవ్వళ్ల జోష్ పెంచాయి. కాలనీల్లో పలు ప్రధాన చౌరస్తాల్లో పతంగుల విశిష్టతను తెలియచేస్తూ నిర్వహించిన వేడకల్లో వందలాది మంది కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నారుల నుండి వృద్ధుల వరకు పతంగులను ఎగురవేస్తూ, కేరింతలు కొడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు సైతం పతంగులను ఎగురవేస్తూ, సంక్రాంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఇళ్లముందు రంగురంగుల ముగ్గులతో రంగవళ్లులు వేసి గొబ్బెమ్మలతో, కొత్తపంటల కూరగాయలతో అందంగా ఆలంకరించారు.

పల్లెను మరిపించేలా.. శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

మాదాపూర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి) :: మాదాపూర్ శిల్పారామం లో సంక్రాంతి సంబురాలు సందర్శకులను విశేషం గా ఆకట్టుకున్నాయి. మూడురోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలకు వేలాది మంది సందర్శకులు విచ్చేశారు. పల్లెలను మరిపిం చేలా నిర్వహించిన వేడుకలను కుటుంబ సమేతంగా వీక్షించారు. బుధవారం భారీ స్థాయిలో సందర్శకులు ఉత్సవాల్లో పా ల్గొన్నారు. ఒకవైపు అందమైన రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలను తిలకిస్తూ... మరోవైపు హరిదాసుల సంకీర్తనలను వింటూ సందర్శకులు సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.







- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

సంక్రాంతి సందడిలో భాగంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా శ్రీనివాస సంస్థాన్ మహిషాసుర మర్దిని యక్షగానం, నాట్య గురువు పద్మ కల్యాణ్ శిష్యబృందం వినాయక కౌత, జయజయ దుర్గే, గొబ్బియల్లో, జతిస్వరం, తిల్లాన మొదలైన అంశాలపై డాక్టర్ జ్యోతి, లహరి, తన్మయి, జానకిశృతి, త్రిపుర, శ్రీలత, సహస్ర, ఉదయశ్రీ, అవంతిక, వరుణ్య, లక్ష్మి, హాసిని కళాకారులు తమైదన శైలిలో ప్రదర్శించి సందర్శకులను విశేషంగా అలరించారు.

సౌత్ ఏషియా మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులు

భెల్‌కాలనీ, జనవరి 15(ఆంధ్రజ్యోతి): క్రీడలకు వయస్సుతో సంబంధం లేదని, క్రీడలపై ఆశక్తి, మక్కువ ఉంటేచాలని నిరూపిస్తూ.. క్రీడాకారులకు ధీటుగా పోటీల్లో పాల్గొని సత్తాచాటుతున్నారు వెటరన్ క్రీడాకారులు. 50 ఏళ్లు దాటితే వివిధ రోగాల బారిన పడి, మోకాళ్ల నొప్పులు, అంధత్వం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో మరొకరిపై ఆధారపడే వృద్ధులు, రాష్ట్ర జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొంటూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. మంగళూర్‌లో మూడు రోజుల క్రితం జరిగిన మొట్టమొదటి సౌత్ ఏషియా మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రం.. వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న వెటరన్ క్రీడాకారులు సత్తాచాటారు. సౌత్ ఏషియా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాంపియన్‌షిప్ పోటీలకు దేశ నలుమూలల నుంచి దాదాపు రెండు వేలమంది వెటరన్ క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా శేరిలింగంపల్లికి చెందిన వెటరన్ క్రీడకారులు పతకాలను సాధించారు. శేరిలింగంపల్లికి చెందిన సుమలత బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ సహకారంతో శిక్షణ పొంది గతంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో బంగారు, కాంస్య, రజిత పతకాలను సాధించగా, సౌత్ ఏషియా పోటీల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి పతకాలను సాధించింది. (30+) షాట్‌పుట్, డిస్క్‌త్రో, పరుగుపందెంలో తృతీయ స్థానంలో నిలిచి క్యాంస పతకాలను సాధించింది. అలాగే పోటీల్లో పాల్గొన్న వెటరన్ క్రీడాకారులు విజయరామరాజు (80+) లో మూడు కిలోమీటర్ల నడక పందెంలో తృతీయ స్థానంలో నిలవగా, 35+ పరుగుపందెం పోటీల్లో భవ్య క్యాంస పతకాన్ని గెలుపొందారు. పతకాలను గెలుపొందిన క్రీడాకారులను బీహెచ్ఈఎల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు గంగాధర్‌రెడ్డి, కోచ్‌లు బి.శంకర్, రఘురాం అభినందనలు తెలుపుతూ మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.



పోటీల్లో మూడు పతకాలను సాధించిన క్రీడాకారిణి సుమలత

కనులపండువగా సీతారామ కల్యాణం

భెల్‌కాలనీ, జనవరి 15(ఆంధ్ర జ్యోతి): శ్రీరామ నామస్మరణలు, మేళతాళాలు.. మంగళవాయిద్యాల నడుమ సీతాసమేత రామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. సంక్రాంతి పర్వదినం, పునర్వసు నక్షత్రం సందర్భంగా ఎంఐజీకాలనీలో గల రామాలయంలో మంగళవారం స్వామివారికి విశేషపూజలు జరిగాయి. ప్రతీ నెల పునర్వసు నక్షత్రం సందర్భంగా జరిగే కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. పటాభిరాముని పరిణయ మహోత్సవం వైభవంగా జరగగా దంపతులు కల్యాణ వేడుకల్లో పాల్గొని స్వామివారికి పరిణయ వేడుకను వైభవంగా నిర్వహించారు. ఆలయంలో గల లక్ష్మణ ఆంజనేయ సమేత సీతారామచంద్రస్వామి మూలమూర్తులకు పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో గల స్వామివారి కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఉత్సవమూర్తులకు వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీనివాసనగర్‌లో ఇంటి తాళం పగులగొట్టి చోరీ

కొత్తపేట : ఎల్బీనగర్ పీఎస్ పరిధి శ్రీనివాసనగర్‌లో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళం పగుల గొట్టి బంగారు గొలుసు, విలువైన ఎలక్ట్రానిక్ సామగ్రి ఎత్తుకెళ్లారు. వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మోతె మండలం నేరడబాయి గోపాతండాకు చెందిన కొర్ర రమేష్ (29)మన్సూరాబాద్ శ్రీనివాసనగర్‌కాలనీలో ఉంటూ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. అతడు ఈనెల 13న ఇంటికి తాళం వేసి, స్నేహితులతో కలిసి ఏడుపాయలు పిక్నిక్‌స్పాట్‌కు వెళ్లాడు. అదే ఇంట్లో రెండో అంతస్తులో ఉండే బచ్చలయ్య మరుసటి రోజు ఉదయం అతడికి ఫోన్ చేసి ఇంట్లో దొంగలు పడ్డారని సమాచారం ఇచ్చాడు. అతడు ఇంటికి చేరుకుని పరిశీలించగా బీరువాలో దాచిన 3 తులాల బంగారు గొలుసు, 2మొబైల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, కొంత నగదు దొంగలు ఎత్తుకుపోయినట్లు గుర్తించాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్‌హెచ్ఓ కేవీ నోద్‌కుమార్, డీఎస్ఐ నరేందర్, డిటెక్టివ్ టీం, క్లూస్ టీం ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రేడియాలజీ జాతీయ సదస్సు బ్రోచర్‌ను విడుదల చేసిన డాక్టర్ బీరప్ప నగరి, వైద్యాధికారులు, వైద్యులు

2న ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు శతజయంతి

హైదరాబాద్ సిటీ, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): నిజాం వైద్య విజ్ఞాన సంస్థ మాజీ వ్యవస్థాపక డైరెక్టర్ పద్మశ్రీ ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు శత జయంతి సందర్భంగా వచ్చే నెల 2వ తేదీన క్రైస్ట్ ఆడిటోరియంలో రేడియాలజీ జాతీయ సదస్సును సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్, తెలంగాణశాఖ, నిజాం వైద్య విజ్ఞాన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను నిమ్స్‌లో బుధవారం సంచాలకులు డాక్టర్ బీరప్ప నగరి, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, నిమ్స్ రేడియో డయాగ్నోసిస్ విభాగపు అధిపతి డాక్టర్ అను కపూర్ ఆవిష్కరించారు. అలాగే, ఉత్తమ పరిశోధన పత్రానికి ప్రొఫెసర్ కాకర్ల ఉత్తమ శాస్త్రీయపత్రం పేరిట నగదు బహుమతి, మెమోంటోతో సత్కరిస్తారు. ఈ సందర్భంగా రేడియాలజీ విభాగంలో ఉత్తమ సేవలందించిన రేడియోగ్రాఫర్‌కి డాక్టర్ కాకర్ల జీవనసాఫల్య అవార్డు బహూకరించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది అవార్డును ముంబాయి లోని టాటా మెమోరియల్ ఆస్పత్రి టెక్నికల్ ఆఫీసర్ శంకర్ కె భగత్‌కు ప్రదానం చేయనున్నారు. సదస్సులో వైద్యులు జె.జగన్ మోహన్‌రెడ్డి, విజయానంద్ ఎచ్ కేల్కరి, రామకృష్ణ, రావూరి పవర్, పన్నీర్ సెల్వం, గడ్డం గంగాధర్, అర్జున్ మంజే గౌడ, సుజాత పట్నాయక్ వివిధ అంశాలపై అతిథి ఉపన్యాసాలు ఇవ్వనున్నారు. అలాగే పలు రాష్ట్రాల నుంచి రేడియాలజీ విద్యార్థులు వేర్వేరు అంశాలపై పరిశోధన పత్రాలు సమర్పించనున్నారు. కార్యక్రమంలో నిమ్స్ వైద్య అనుబంధ వృత్తి కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్, సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ అకాడమిక్ డైరెక్టర్, కార్యక్రమం ఛైర్‌పర్సన్ దామోదర నాయుడు పాల్గొన్నారు.

నీరు లేక పచ్చదనం కనుమరుగు

- శేరిలింగంపల్లి సర్కిల్ వెస్ట్‌జోన్ కార్యాలయ ఆవరణలో పరిస్థితి ఇదీ



ఒకప్పుడు పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉన్న జోనల్ కార్యాలయం పరిసరాలు (ఫైల్)

గచ్చిబౌలి,జనవరి15(ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు పచ్చదనంతో కళకళలాడిన శేరిలింగంపల్లి సర్కిల్ వెస్ట్‌జోన్ కార్యాలయం, సర్కిల్ కార్యాలయం ఆవరణ నేడు పూర్తిగా కళాహీనంగా మారింది. కొన్ని నెలలుగా ఇక్కడి మొక్కలు నీళ్లు లేక ఎండి పోతున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో పచ్చదనం పెంచి కార్యాలయానికి వచ్చే వారికి ఆహ్లాదకర వాతావరణ అందించేందుకు బయోడైవర్సిటీ అధికారులు వీటిని ఏర్పాటు చేశారు. ఇక్కడి మొక్కలు ఎండిపోతున్న విషయం అధికా రుల కంటపడక పోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.



నేడు నీరు లేక ఎండిపోయిన పచ్చిక బయళ్లు, మొక్కలు

- థీమ్ పార్కుల పరిస్థితి ఏమిటి?

శేరిలింగంపల్లి సర్కిల్ వెస్ట్‌జోన్ కార్యాలయం ఆవరణలో పచ్చికబయళ్లు, మొక్కలు నీరు లేక ఎండిపోతుంటే ఇక జోనల్ పరిధిలో అన్ని సర్కిళ్లలో ఏర్పాటు చేసిన థీమ్ పార్కుల పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన కార్యాలయంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఆ పార్కుల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయం ఆవరణకు పూర్వవైభవం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

- ఈ విషయం పై బయోడైవర్సిటీ మేనేజర్ మాజీద్‌ను వివరణ కోరగా కాంట్రాక్టర్ కాల పరిమితి ఆరునెలల క్రితమే ముగిసింది. మూడు నెలల వరకు నెట్టుకొచ్చాం. కొత్తవారిని టెండర్లు పిలవాల్సి ఉంది. కొన్ని కారణాలతో ఆలస్యమౌతుంది. త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు.